







# ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 30-10-2025 పేజీలు : 7


# జిల్లాను ముంచిన ‘మొంథా’ తుఫాను



**వరంగల్ సిటీ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** ‘మొంథా’ తుఫాను ప్రభావంతో నగరవ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపి కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీటమునిగిపోయాయి. పలు కాలనీల్లో నివసిస్తున్న ప్రజల ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరుతుంది. నగరంలోని గిరి ప్రసాద్ నగర్, డీకే నగర్, లెనిన్ నగర్, బి ఆర్ నగర్, రామన్నపేట, శివనగర్, చింతల్, ఖిలా వరంగల్, పోచమ్మ మైదాన్, డాక్టర్స్ కాలనీ, సరస్వతి కాలనీ, హంటర్ రోడ్డు సంతోషి మాత గుడి, కాశిబుగ్గ, బట్టల బజార్, కొత్తవాడ, కరీమాబాద్, తెలంగాణ కాలనీ, రంగశాయిపేట, వరంగల్ బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, అండర్ బ్రిడ్జి తదితర ప్రాంతాలన్నీ నీట మునిగాయి. మరికొన్ని ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు..కాలనీల్లోని ప్రధాన రోడ్లు, వీధులు పూర్తిగా నీట మునిగిపోయి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వందలాది ఇండ్లలోకి వరద నీరు వచ్చి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వివరాలు లోపలి పేజీల్లో

## అండర్ బ్రిడ్జి కింద శాశ్వత మురుగు కాలువ నిర్మాణం చేపట్టండి

**- జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగర నడిబొడ్డున గల అండర్ రైల్వే బ్రిడ్జి కింద శాశ్వత మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు శివనగర్ కు చెందిన వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ నగరంలోని అండర్ బ్రిడ్జి కింద నిత్యం మురుగునీరు ప్రవహిస్తుండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మిగతా 5లో...



# నగరాన్ని ముంచిన 'మొంథా' తుఫాను

- తుఫాను దాటికి అతలాకుతలమైన వరంగల్ మహానగరం
- నీట మునిగిన పలు కాలనీలు, లోతట్టు ప్రాంతాలు- నాలాల ఆక్రమనలతో రోడ్డుపైకి వర్షపు నీరు
- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు - అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన





**వరంగల్ సిటీ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** 'మొంథా' తుఫాను ప్రభావంతో నగరవ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపి కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీటమునిగిపోయాయి. పలు కాలనీల్లో నివసిస్తున్న ప్రజల ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరుతుంది. నగరంలోని గిరి ప్రసాద్ నగర్, డీకే నగర్, లెనిన్ నగర్, బి ఆర్ నగర్, రామన్నపేట, శివనగర్, చింతల్, ఖిలా వరంగల్, పోచమ్మ మైదాన్, డాక్టర్స్ కాలనీ, సరస్వతి కాలనీ, హంటర్ రోడ్డు సంతోషి మాత గుడి, కాశిబుగ్గ, బట్టల బజార్, కొత్తవాడ, కరీమాబాద్, తెలంగాణ కాలనీ, రంగశాయిపేట, వరంగల్ బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, అండర్ బ్రిడ్జి తదితర ప్రాంతాలన్నీ నీట మునిగాయి. మరికొన్ని ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. **ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు..**కాలనీల్లోని ప్రధాన రోడ్లు, వీధులు పూర్తిగా నీట మునిగిపోయి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వందలాది ఇండ్లలోకి వరద నీరు వచ్చి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కారణంగా అక్కడక్కడ విద్యుత్ సరఫరా నిలిపివేయడముతో ప్రజలు మరింత ఇబ్బంది పడుతున్నారు. పలు ప్రాంతాల్లో తాగునీరు, నిత్యవసర వస్తువుల కొరత ఏర్పడింది. **అధికారుల చర్యలు.**ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ బృందాలు ఉదయం నుంచి సహాయక చర్యలు చేపడుతున్నాయి. ఖిలా వరంగల్ తాహసిల్దార్ ఎండి ఇక్బాల్ మండలం పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక పాఠశాలలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీరు భోజనం వసతి కల్పిస్తున్నారు. సహాయక చర్యల్లో స్థానిక మిల్స్ కాలనీ పోలీస్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ పాల్గొన్నారు. ఏసీపీ శుభం ప్రకాష్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించే ప్రజలను అప్రమత్తం చేశారు. అత్యవసరంగా సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలకు తాత్కాలిక ఆశ్రయం కల్పిస్తున్నారు. అవసరం లేని సందర్భాల్లో బయటకు వెళ్లకూడదని, అధికారుల సూచనలను పాటించాలని పోలీసులు సూచించారు. అత్యవసర సహాయం కోసం అధికారులు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచారు. ఈ వర్షాలు ఇంకా కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. **నాళాల ఆక్రమణ.. నగరానికి పెనుముప్పు..**నాలాలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు వెనకాడుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ అధికారుల వైఫల్యం ప్రజలలో తీవ్ర అసంతృప్తిని పెంచింది. పలు ప్రాంతాల్లో వరద పరిస్థితిని ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, అధికారులకు ఉన్నప్పటికీ, ముందస్తు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పలు కాలనీల్లో వరద నీరు మరోసారి ముంచెత్తడం వల్ల ప్రభుత్వం, మున్సిపల్ అధికారుల తడబాటు స్పష్టం అవుతోంది. కాలనీల్లో డ్రెయినేజీ, సైడ్ కాలువలు ఇరుకుగా ఉండడం, వర్షం సమయంలో నీరు బయటికి చేరలేక ప్రవాహం ఉధృతంగా పెరుగుతుంది. గతంలో కూడా ఇలాంటి వరదలు రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడినప్పటికీ, స్థిరంగా శాశ్వతంగా పరిష్కారం కనుగొనడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రజలు ఇలాంటి సమయంలో అధికారుల సహాయాన్ని ఆశిస్తూ వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సహాయ కేంద్రాలు తక్కువగా ఉండటం, సమాచార లోపం కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా నగరాన్ని వరద ముంపు నుంచి రక్షించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన పోలీస్ కమిషనర్






**హనుమకొండ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు, యువత, విద్యార్థులు,చిన్నారులు, వృద్ధులు,పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ పాటు చాహత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్న ఈ ర్యాలీ కి అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్ పచ్చా జెండా ఊపి ఈ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి అంబేద్కర్ సెంటర్, అదాలత్ సెంటర్, హన్మకొండ కలెక్టర్ కార్యాలయం నుండి తిరిగి ఇదే మార్గం నుండి నక్కలగుట్ట మీదగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సాహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గొన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సాహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని, అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి మాట్లాడుతూ నిత్యం సైకిలింగ్ చేయడం మన ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవచ్చని,సైకిలింగ్ చేయడం రోజు వారి అలవాటుగా మార్చు కోవాలని తెలిపారు.ఈ ర్యాలీలో అదనపు డిసిపిలు శ్రీనివాస్, ప్రభాకర్, బాలస్వామి, ఏ ఎస్పీ శుభం, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు, అనంతయ్య, నాగయ్య, సత్యనారాయణ, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జే పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సన్నూర్ గ్రామ ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అధికారుల సూచనల పాటించాలి జి పి వో, పంచాయతీ కార్యదర్శి**



**రాయపర్తి అక్టోబర్ 29 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలో మొంతా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామపంచాయతీ కార్యదర్శి జి పి ఓ లు ప్రకటన ద్వారా తగిన సూచనలు తెలియజేశారు.గ్రామంలో భారీ వర్షాలు కురుస్తున్నందున గ్రామస్తులు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించగలరు.నీరు చేరే ప్రాంతాలు, వాగులు, చెరువులు దగ్గరికి వెళ్లకండి.విద్యుత్ తీగలు తెగి పడిన చోట దూరంగా ఉండండి వెంటనే పంచాయతీ/లైన్‌మ్యాన్‌కు సమాచారం ఇవ్వండిఅని ఆనారు.పాత ఇళ్ళు, గోడలు బలహీనంగా ఉన్నవారి జాగ్రత్తగా ఉండలని అన్నారు. అవసరమైతే సురక్షిత స్థలానికి వెళ్లండి. పిల్లలను బయటఆడుకునేందుకు అనుమతించవద్దు అన్నారు.బోర్లు, డ్రైనేజ్ మాన్హోల్స్ దగ్గరికి వెళ్లకండి వాటర్ కరెంట్ ప్రమాదకరం అన్నారు . అవసరమైన మందులు, టార్చ్, మొబైల్ ఫోన్ చార్జ్ దగ్గర ఉంచుకోవాలన్నారు.ఎవరైనా గర్భిణీ స్త్రీలు డెలివరీ దగ్గరలో ఉంటే సంబంధిత ఆశా కార్యకర్తకుసమాచారం ఇవ్వండ ఎలాంటి అత్యవసర పరిస్థితి ఉంటే వెంటనే గ్రామ పంచాయతీ లేదా జీపీవో గార్లకు సమాచారం ఇవ్వండి.మీ భద్రత మన మొదటి ప్రాధాన్యంఅన్నారు.

## మానవత్వం చాటుకున్న డ్రైవర్లు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):**ఇటీవల రోడ్డు



ప్రమాదంలో గాయపడి ఇంటి వద్దే ఉంటున్న హనుమకొండలోని బాలసముద్రం కు చెందిన డ్రైవర్ రాళ్లబండి యకాంబరంచారికి ఓన్ ప్లేట్ డ్రైవర్ మిత్ర బృందం తరపున 19వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పల్లెర్ల యాకుబ్ అధ్యక్షతన తన డ్రైవర్ల మిత్రబృందంతో కలిసి సహాయం అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పి అశోక్, ఎం మహేష్, వి నవీన్, కృష్ణ, ఎస్ చిరంజీవి, ఎం రమేష్, ఏ రాజేందర్, సిహెచ్ రంజిత్, బి విజయ్ ,డీజే నరేష్, ఏ గణేష్, కె ప్రవీణ్ , సురేష్, జి పరశురాములు, ఎస్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ**

**పరకాల అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):**మొంథా తుఫాన్ ప్రభావం మరో మూడు రోజులు భారీ వర్షాలు



కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అందించిన సూచనల మేరకు పురపాలక కార్యాలయం నుండి రెస్క్యు టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ పురపాలక ప్రజలు అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని, విద్యుత్ తీగలకు, స్తంభాలకు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని, భారీ వర్షంతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్ల క్రింద ఉండవద్దని, శిథిల వ్యవస్థలో గృహాలలో నివసించు వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా మున్సిపల్ కార్యాలయ టోల్ ఫ్రీ నెంబర్లు 9676166101, 7100537570, 9177557767, 9550629997, 7386881788 కు సమాచారం అందించాలని తెలిపారు.

## మెంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చెన్నారావుపేట మండల తహసీల్దార్ శ్రీ దిలావర్ మహమ్మద్ అభిద్ అలీ

**చెన్నారావుపేట అక్టోబర్ 29( ప్రజా జ్యోతి):** మెంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కాస్త అతిభారీ వర్షాలుగా మారే అవకాశం ఉనందున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెన్నారావుపేట మండల తహసీల్దార్ దిలావర్ మహమ్మద్ అభిద్ అలీ అన్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాహన దారులు, రైతులు, ప్రయాణికులునిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ బోర్డులు ముట్టుకోకూడదని తెలిపారు. అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటం మూలంగా చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కురుస్తున్న వర్షాల కారణంగా వర్షపు నీళ్ళు రోడ్లపై ప్రవహిస్తున్నాయని మ్యాన్ హెరీల్లు, డ్రైనేజీలను గుర్తించి జాగ్రత్తలు పాటిస్తూ దాటాలన్నారు. అతి భారి వర్షాల వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అవసర మైతేనే తప్ప బయటకి రాకూడదని సూచించారు. చెరువులు, వాగులు కుంటలు నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదు మరియు సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదలకు గురి కావద్దని తెలిపారు. అలాగే పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని బావుల వద్ద జాగ్రత్త వహించాలని తెలిపారు. వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున వాహనదారులు పరిమిత వేగంతో వెళ్లాలని కోరారు.సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాలో తప్ప మిగిలిన సమయాల్లో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు, ప్రమాదాలు వాటిల్లకుండా పోలీస్ వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## తుఫాన్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అధికారులు,కాంగ్రెస్ నేతలు ప్రజలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):** మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా హనుమకొండ నగరంలో వరద పరిస్థితి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు.నగరంలో చాలా చోట్ల వరద ప్రవాహం కన్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలు చేపట్టాలనిఎమ్మెల్యేనాయినిపిలుపునిచ్చారు. 18004251115,1800425 1980 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి ఎప్పటికప్పుడూ సమాచారం ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరారు.

## భారీ వర్షానికి కూలిన మహా రుద్ర యాగశాల

**పరకాలబీ అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):** మొంథా తుఫాన్ తో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి పరకాల నియోజకవర్గం పట్టణ కేంద్రం శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయ ప్రాంగణంలో నవంబర్ 3న నిర్వహించే మహా రుద్ర యాగశాల గాలి, వర్ష తాకిడికి బుధవారం నేలమట్టమైంది. దీంతో నిర్మాణం చేపడుతున్న యాగశాల పూర్తిగా నేలమట్టం కావడంతో నష్టం జరిగింది. యాగశాల నిర్మాణం గత పది రోజుల నుండి పదుల సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్న క్రమంలో చివరి దశకు రావడం మొంథా తుఫాన్ తాకిడికి యాగశాల నేలమట్టం కావడంతో భారీ నష్టమే జరిగిందని ఆలయ యాగశాల కమిటీ సభ్యులు తెలిపారు.



# వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద -తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి
-భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించిన కలెక్టర్
-అత్యవసర సహాయార్థం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 జిడబ్ల్యూ
-ఎంసీ లో 1800 425 1980, 9701999676 నెంబర్ల ఏర్పాటు
- టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల స్థాయి అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** వాతావరన శాఖ జిల్లా కు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో... క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉంటూ రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్, జిల్లా, మండల స్థాయి అధికారులు, తహసిల్దార్ల తో టెలి కాన్ఫెరెన్స్ నిర్వహించి జిల్లాలోని అన్ని మండలాల్లో పరిస్థితులను సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల... రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయం తో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. **వర్షాల కారణంగా అత్యవసర సహాయార్థం ప్రజల కొరకు వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 1800 425 3424 టోల్ ఫ్రీ నెంబర్ కులి9154252936 మొబైల్ నంబర్ లికు అదేవిధంగా వరంగల్ పట్టణానికి సంబంధించి లిజిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయం లో ఏర్పాటుచేసిన లికంట్రోల్ రూమ్ 1800 425 1980 టోల్ ఫ్రీ నెంబర్ కు 9701999676 నెంబర్లకు** సంప్రదించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా జిల్లా మండల అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి ముఖ్యంగా తాసిల్దారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. తహసిల్దార్లు, ఎంపీడీవో లు తమ మండల పరిధిలోని గ్రామాలు జల మాయమయ్యే ప్రాంతాల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని, కావున రోడ్డు రవాణా విద్యుత్ సరఫరా లో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టాలని,మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, పంచాయితీ శాఖల ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తూ ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు కార్యస్థానంలో ఉంటూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. పారిశుద్ధ్య ఆరోగ్య సమస్యల పరంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, పంచాయతీ, అగ్నిమాపక బల్దియా, కుడా, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు తహసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మొంత తుఫాన్ ఉధృతితో మండల రైతుల్లో ఆందోళన మండలంలో భారీగా కురుస్తున్న వర్షాలు

### -నీట మునుగుతున్న పంట పొలాలు ఆందోళన చెందుతున్న రైతన్నలు

**రాయపర్తి అక్టోబర్ 29 ప్రజా జ్యోతి.**

మోన్తా తుఫాను ప్రభావంతో రాయపర్తి మండలంలోని గ్రామ ల అన్నదాతల్లో ఆందోళన తలెత్తింది .బుధవారం మండల వ్యాప్తంగా కురిసిన వర్షంతో పంట పొలాలన్నీ నీట మునిగిపోగా మరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించిన దాన్యం కూడాపట్టాల కప్పుతున్న తడుస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడ్డ రైతన్నకు ఆందోళన మిగిల్చేలా తుఫాను కారణమవుతుందని వాపోతున్నారు. ఖరీఫ్ పంట కోతలు మొదలు కాకముందే పొలాలలో హార్వెస్టింగ్ కాకముందే తుఫాను నిండా ముంచుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 40 గ్రామాలలో ఖరీఫ్ పంటలు



కోతలు ప్రారంభము కాకముందే. తుఫాన్ రావడడంతో అన్నదాతలకు నిరాశే మిగిలింది. తుఫాను బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## మొంథా తుఫాన్ దెబ్బ నీలమ్మకు ఆకాశమే గుడారం

### ఇల్లులేని నీలమ్మకు -గ్రామ పంచాయతీ కార్యాలయం తాత్కాలిక నివాసం"

**తరిగొప్పుల అక్టోబర్ 29 ప్రజాజ్యోతి:**

మండలం కేంద్రం లో అబ్దుల్నాగారం గ్రామానికి చెందిన నీల ఎల్లమ్మ ఇల్లు మొంథా తుఫాన్ వర్షాల కారణంగా కూలిపోవడంతో అక్కడ నివసించే అవకాశం లేకపోవటంతో కుటుంబానికి గ్రామపంచాయతీ కార్యాలయంలో తాత్కాలిక ఆశ్రయం కల్పించారు.రోజువారీ కూలి చేసుకుంటూ జీవనం సాగించే నీలమ్మ, ఇల్లు కూలిపోవడంతో కుటుంబసభ్యులతో కలిసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ



కార్యాలయం లోనే తాత్కాలికంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ఇలాంటి పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని నీలమ్మ వేడుకుంది. గ్రామస్తులు కూడా ప్రభుత్వం సహాయం అందించాలని కోరుతున్నారు.

# తుఫాను బీభత్సం.. అకాల వర్షంతో అపార నష్టం

**- నీట మునిగిన కాలనీలు- నేల రాలిన పంటలు**





**వరంగల్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** తుఫాను బీభత్సం సృష్టించింది. అకాల వర్షంతో సామాన్యులకు అపార నష్టం కలిగింది. మొంథా తుఫాన్ తీవ్రస్థాయిలో ప్రభావం చూపడంతో బుధవారం ఉదయం నుండి దాదాపు పది గంటలుగా దంచి కొడుతున్న వర్ష ప్రభావంతో వరంగల్ ఉమ్మడి జిల్లాలో భారీగా నష్టం వాటిల్లింది. అధిక వర్ష పాతంతో రోడ్లపై నీరు ప్రవహిస్తూ కాలనీలు మునిగి పోయాయి. పంటలు నీటిలో మునిగి పోయాయి. **బస్టాండ్ వద్ద ప్రయాణికుల తిప్పలు** :హనుమకొండ బస్ స్టాండ్ ప్రాంగణం పూర్తిగా నీటిలో మునిగి పోయింది. దీంతో స్టేడియం నుండి బస్ స్టాండ్ వైపు వరద కారణంగా బస్సుల రాక పోకలు నిలిపి వేశారు. ఇటు అశోక జంక్షన్ నుండి బస్సులు వచ్చే అవకాశం లేక ప్రయాణికులు అవస్థలు పడ్డారు. చిన్న పిల్లలు, లగేజి తో వరదలో ఈదుకుంటూ బస్ స్టాండ్ చేరుకున్నారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. **వరద నీటిలో మునిగిన తహసీల్దార్ కార్యాలయం** :హనుమకొండ తహసీల్దార్ కార్యాలయం లోకి భారీగా చేరిన వరద నీరు చేరుకుంది. అధికారులు కార్యాలయ సిబ్బంది నానా ఇబ్బందులు పడ్డారు. కార్యాలయంలోకి నీరు చేరటంతో రికార్డు రూమ్ నీళ్లలో మునిగి పోయింది. సిబ్బంది ఆఫీస్ నుండి బయటికి రావటానికి తీవ్ర ఇబ్బంది పడ్డారు. కార్యాలయంలో ఉన్న బైక్ లు, కార్లు నీళ్లలో మునిగిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. సహాయక చర్యల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. **అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశాలు** :వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలని జిల్లా అధికారులను మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేస్తూ క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పారిశుద్ధ్య ఆరోగ్య సమస్యల పరంగా మరింత క్లిష్టమైనవి అని, అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి గాని జిల్లా కలెక్టర్ల దృష్టికి గాని తీసుకురావాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. **అత్యవసర సహాయం కొరకు:**ప్రజలు వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టరేట్ 1800 425 3424, 9154225936, 1800 425 1115 గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 1800 425 1980, 9701999676 , విద్యుత్కు సంబంధించిన సమస్యలను పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో 1800 425 0028 ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలని సురేఖ కోరారు.



# మెందా తూఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జలమయం అయిన రోడ్లు, వంతెనలు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు**

**-అత్యవసర సమయాల్లో డయల్ 100**

**-గణపురం సబ్ ఇన్స్పెక్టరు రేఖ అశోక్**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 29:** గణపురం మండలం లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రేఖ అశోక్ సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వాగులు, వంతెనలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎవరూ నీట మునిగిన రోడ్లు, వంతెనలు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. అలాగే చేపల వేటకు వెళ్లరాదని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటకూడదని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లరాదని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాబోయే రోజుల్లో కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు.చెరువులు, వాగులు వద్ద పోలీసు పెట్రోలింగ్ను పెంచి ప్రజల్లో అప్రమత్తత



కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు అలాగే ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నదని, అధికారులు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# హరీష్ రావు ను పరామర్శించిన

**డా.హరి రమాదేవి**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):**సిద్దిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం పరమపదించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి రమేష్ బాబు దంపతులు బుధవారం హరీష్ రావు ని వారి స్వగృహంలో కలిసి పరామర్శించారు. పితృవియోగం పొందిన హరీష్ రావుకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. అనంతరం తన్నీరు సత్యనారాయణరావు ఫోటో వద్ద పూలు చల్లి నివాళులు అర్పించారు.





## మొంథా తుఫాన్ ప్రభావం

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై వీ. గోవర్ధన్**

**నల్లబెల్లి /అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**మొంథా తుఫాను ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లబెల్లి ఎస్సై వడిచర్ల.గోవర్ధన్ బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు మండల ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకరాదని. పాత భవనాలు, గోడలు ప్రమాదకరంగా ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలన్నారు. వాగులు, లోతట్టు ప్రదేశాలలోకి వెళ్లకూడదని సూచించారు. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని, లేనిపక్షంలో ఇళ్లలోనే ఉండాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు పిల్లలను రోడ్లపైకి రానీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాలలకు ఇప్పటికే సెలవులు ప్రకటించబడినందున ఇంట్లోనే ఉంచాలని సూచించారు.



# రాయపర్తి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై ముత్యం రాజేందర్**

**రాయపర్తి అక్టోబర్ 29 ప్రజాజ్యోతి:**మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉందాలని రాయపర్తి ఎస్ఐ ముత్యం రాజేందర్ అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఇప్పటికే మన మండలంలోని అన్ని ఊర్లలో చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయి అని చెరువులు మత్తడి పొసే అవకాశం, వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయి అన్నారు.మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయరాదు అనిరోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి, కరంటు స్థంబాలు తాకకుండా ఉండాలని తెలిపారు.మీరు క్షేమంగా ఉండాలి అని పోలీస్లు ఉన్నది మీ కోసమే అన్నారు.అత్యవసర పరిస్థితుల్లోమాత్రమే బయటకు రావాలని అన్నారు. మీ రక్షణ మా బాధ్యత అన్నారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరిగినా పోలీసులకు తెలియజేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 కు ఫోన్ చేయాలన్నారు.



# ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**– పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):**మొంథా తుఫాన్ వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపట్ల నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కోరారు. పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి ప్రజలు బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు. రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ తడిచిన చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదని పేర్కొన్నారు.




## జఫర్ గడ్ మండల ప్రజలకు విన్నపము

**ఎస్ ఐ రామరావు**




**ప్రజా జ్యోతి జఫర్ గడ్అక్టోబర్ 29:**జఫర్గడ్ పోలీస్ వారి సూచన మొంథా తుఫాన్ వల్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జఫర్గడ్ మండల ప్రజల అప్రమత్తంగా ఉంటూ ఈ క్రింది జాగ్రత్తలు పాటించండి అని జఫర్ గడ్ సబ్ ఇన్స్పెక్టర్ రామరావు తెలిపారు.నీటితో నిండిన రహదారులు,వాగులు దాటకండి వరద నీళ్లు ఇంట్లోకి ప్రవేశించే అవకాశం ఉంటే ముందుగానే సురక్షిత ప్రదేశాలకు వెళ్ళండి కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళండికరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉన్నందువలన విద్యుత్ పోల్స్ ను తాకరాదు మరియు వాటి దగ్గరకు కూడా వెళ్ళరాదుఇల్లు చుట్టుపక్కల నీరు నిలువ ఉండకుండా డ్రైనేజీలను శుభ్రం చేసుకోండి,భారీ వర్షాలు నేపథ్యంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందువలన చెట్ల కింద మరియు ఖాళీ ప్రదేశాలలో నిలబడి ఉండరాదు.జఫర్గడ్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసువారి సూచనలను పాటిస్తూ భారీ వర్షాలకు సంబంధించి ఏమైన అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పోలీస్ వారికి తెలియజేయవలసిందిగా సూచిస్తున్నాము.

## పసునూటి అభిరామ్‌కు క్రీడా శాఖ మంత్రి శ్రీహరి సన్మానం



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 29:**
గణపురం మండల కేంద్రానికి చెందిన పసునూటి అభిరామ్ చిన్నతనం నుంచే చదువుతో పాటు ఆటల్లో ఆసక్తి చూపుతూ క్రీడా రంగంలో ప్రతిభ చాటుకుంటున్నాడు.ఇటీవల నిర్వహించిన సీఎం కప్ 2024 - 25లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా తరపున రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలోపాల్గొన్నందున మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణరావు, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సైక్లింగ్ క్రీడాకారుడు పసునూటి అభిరామ్ ను శాలువాతో సన్మానించారు.ప్రస్తుతం అభిరామ్ గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శ మోడల్ పాఠశాలలో 9వ తరగతిలో విద్యనభ్యసిస్తున్నాడు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.క్రీడా రంగంలో ప్రతిభ చూపుతున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రోత్సాహం అందిస్తుందని,ఆర్థిక పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం చేయూత నిస్తుందన్నారు.

## పట్టాభి రామాలయ అభివృద్ధికి విరాళం అందించిన

**మాజీ ఎంపీటీసీ దుగ్యాల సుమతి దేవేందర్ రావు**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 29:**
గణపురం మండల కేంద్రంలోని పట్టాభి రామాలయానికి గణపురం మాజీ ఎంపీటీసీ దుగ్యాల సుమతి దేవేంద్రరావు ఆలయ అభివృద్ధి లో భాగంగా కార్తీకమాసం లో ఆలయంలో ఏర్పాటు చేసే గణపతి,శివలింగం,నవగ్రహ దేవతల విగ్రహాల కొరకు తమ వంతుగా 10116/- రూపాయలు ఆలయ కమిటీకి అందజేశారు

## కాంగ్రెస్ పార్టీ రహమత్ నగర్ డివిజన్ కోఆర్డినేటర్ గా దేశగాని హరగోపాల్ గౌడ్



**కొడకండ్ల, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రహమత్ నగర్ డివిజన్ కోఆర్డినేటర్ గా పాలకుర్తి నియోజకవర్గం ఎన్ఎస్ యుఐ మాజీ అధ్యక్షుడు దేశగాని హరగోపాల్ గౌడ్ ను నియమిస్తూ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకట స్వామి బుధవారం అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా హరగోపాల్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ గొప్ప బాధ్యతకు తూచా తప్పకుండా పూర్తిస్థాయి న్యాయం చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా, అహర్నిశలు కష్టపడి పని చేస్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి కి ఈ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు ధన్యవాదాలు తెలియజేశారు.

## కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 29:**
ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తిక మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం శుక్ల అష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృత అభిషేకం అనంతరం పట్టు వస్త్రాలతో గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు



మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అప్రమత్తంగా ఉండాలి

**వాగులు, వంతెనల వద్దకు వెళ్లవద్దు**




**నెక్కొండ - అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెక్కొండ పోలీస్ స్టేషన్ తరపున ఎస్సై మహేందర్ రెడ్డి సూచించారు. వర్షాల వల్ల వాగులు, వంతెనలపై నీటి ప్రవాహం అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉన్నందున వాటి వద్దకు వెళ్లవద్దని, ప్రవాహం ఉన్న చోట దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. విద్యుత్ తీగలు, స్తంభాల దగ్గర నీటిలో నడవకుండా, పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్త వహించాలని కోరారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని, గ్రామాల్లో ఎవరైనా ప్రమాదంలో ఉంటే తక్షణమే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్ నంబర్లు (8712685236, 8712685026) కు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

## అండర్ బ్రిడ్జి కింద శాశ్వత మురుగు కాలువ నిర్మాణం చేపట్టండి

**- జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**
వరంగల్ నగర నడిబొడ్డున గల అండర్ రైల్వే బ్రిడ్జి కింద శాశ్వత మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు శివనగర్ కు చెందిన వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ నగరంలోని అండర్ బ్రిడ్జి కింద నిత్యం మురుగునీరు ప్రవహిస్తుండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి కింద నుంచి శివనగర్, పెరకవాడ, ఖిల వరంగల్, రంగశాయిపేట తదితర ప్రాంతాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అక్కడ మురుగు నీటితో చాలా దుర్గంధం వెదజల్లుతుంది. ప్రజలు ముక్కు మూసుకొని వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ రహదారి నుండి నిత్యం వేలాది వాహనాలు మరియు ప్రయాణిస్తుంటారు. కావున ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అందరు బ్రిడ్జి కింద శాశ్వత మురుగునీరు కాలువ నిర్మాణం చేపట్టి ఇట్టి ఇబ్బందిని తొలగించాలని కోరారు. స్పందించిన మంత్రి కొండ సురేఖ ఎట్టి సమస్యను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూడాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే ఇట్టి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి హామీ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# పలు గ్రామపంచాయితీలను సందర్శించిన ఎంపీడీవో


**పలిమెల అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లోని పలు గ్రామ పంచాయతీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్ బుధవారం రోజున సందర్శించారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం నీ సందర్శించి ఉద్యోగుల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్న అనంతరం ఎంపీయుపిఎస్ పాఠశాలలోని మధ్యాహ్నం భోజనాలను పరిశీలించి మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ నందు శానిటేషన్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా సానిటేషన్ పనులు నిర్వహించాలని సూచించారు. తదనంతరం పంకెన గ్రామ పంచాయతీని సందర్శించి ఫైలేర్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనుల గురించి లబ్ధిదారులతో మాట్లాడడంతో పాటు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. మండల పరిషత్ ఆఫీసు నందు పంచాయతీ కార్యదర్శి మరియు



ఉపాధి హామీ సిబ్బందితో ఉపాధి హామీ పనులతో పాటు ఇంటి పన్నుల వసూలు మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల గురించి వారాంతపు మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ప్రకాశ్ రెడ్డి, ఎం పి ఓ శ్రీకాంత్, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పాఠశాలలకు సెలవు ప్రకటించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) :** తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నేడు ( గురువారం) జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుదవారం ఉత్తర్వులు జారీ చేశారు. నేడు జరగాల్సిన పరీక్షలు నవంబర్ 1న నిర్వహించనున్నట్లు



తెలిపారు. అక్టోబర్ 31వ తేదీన పరీక్షలు యధావిధిగా నిర్వహించబడతాయని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందికి సెలవు వర్తించదని, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# మొంథా తుఫాన్ నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-రేగొండ ఎస్సై రాజేష్

### -వర్షంలో వాగులు,వంకలు దాటరాదు,కరెంటు వైర్లతో అప్రమత్తంగా ఉండాలి

**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 29:** మొంథా తుఫాన్ వల్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రేగొండ మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని రేగొండ ఎస్సై రాజేష్ తెలిపారు.ఆయన ప్రజలకు తగు సూచనలు చేశారు,నీటితో నిండిన రహదారులు,వాగులు దాటరాదు,వరద నీళ్ల ఇంట్లోకి ప్రవేశించే అవకాశం ఉంటే ముందుగానే సురక్షిత ప్రదేశాలకు వెళ్ళండి,కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళండి,కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉన్నందువలన విద్యుత్ పోల్స్ ను తాకరాదు మరియు వాటి దగ్గరకు కూడా వెళ్ళరాదు,ఇల్లు




చుట్టుపక్కల నీరు నిలువ ఉండకుండా డ్రైనేజీలను శుభ్రం చేసుకోండి .భారీ వర్షాలు నేపథ్యంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందువలన చెట్ల కింద మరియు ఖాళీ ప్రదేశాలలో నిలబడి ఉండరాదు.రేగొండ మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసు సూచనలను పాటిస్తూ భారీ వర్షాలకు సంబంధించి ఏమైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పోలీస్ వారికి తెలియజేయవలసిందిగా సూచించారు.ఎలాంటి ఆపద సమయంలోనైనా 100కు డయల్ చేసి పోలీసు వారి సహకారం పొందాలని ఎస్సై రాజేష్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# వరద ఉధృతికి పంట పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

### -5గురు ఉపాధ్యాయులకు తప్పిన పెను ప్రమాదం-ట్రాక్టర్ సహాయంతో కారును బయటకు తీసిన గ్రామస్తులు

### -ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు విద్యార్థులు



**రాయపర్తి అక్టోబర్ 29 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అనురాధ తోటి ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలకు వెళ్ళగ మొంత తుఫాను కారణంగా వర్షాలు తీవ్రముగా ఉండడంతో ప్రభుత్వం పాఠశాలలకు బుధవారం మధ్యాహ్నం సెలవును ప్రకటించడంతో ఆమెతనతో పని చేస్తున్న 5 గురు ఉపాధ్యాయులతో కలిసి వరంగల్ జిల్లా కేంద్రములో ఉన్న తమ ఇళ్లకు వెళు తుండగా మార్గమధ్యంలో బంధన పెల్లి కొత్తూరు మధ్యలో ఉండబడిన కల్వర్టు లోతుగా ఉండి వర్షపు నీరు ప్రవాహంతో ఉండగా ప్రమాదాన్ని గుర్తించని ఉపాధ్యాయుల కారు కల్వర్టు మీదుగా బయటకు వెళ్లడానికి ప్రయత్నించగా వర్షపు నీటి ఉధృతతో పంట పొలాల్లోకి కొట్టుకొని పోయింది. దీంతో గమనించిన విద్యార్థులు కేకలు వేయడంతో గ్రామస్తులు వెంటనే ప్రమాదస్థలికి చేరుకొని కారును ట్రక్టర్ సహాయంతో బయటికి లాగారు. దీంతో ఉపాధ్యాయులకు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడం తో సురక్షితంగా బయటకు పడ్డారు. పెద్ద ప్రమాదం తప్పిందని ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామస్తులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మిక వర్గానికి అండగా ఉండేది సిఐటియు నే

### కార్మిక వ్యతిరేక విధానాల పైన సమరశీల పోరాటాలు

### -సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



**ప్రజా జ్యోతి జఫర్ గడ్అక్టోబర్,29:** దేశంలో కార్మిక వర్గానికి అండగా ఉండేది సిఐటియునేనని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన సమరశీల పోరాటాలకు కార్మిక వర్గాన్ని సమయత్వం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు పేర్కొన్నారు.జఫర్గడ్ మండల కేంద్రంలో సిఐటియు మండల 9వ మహాసభ కాట సుధాకర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తెచ్చి ఈ దేశంలో ఉన్నటువంటి బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు కాపాడుతుందని మండి పాట కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేసి కార్మికులకు సామాజిక భద్రత చట్టం తేవాలని డిమాండ్ చేశారు నవంబర్ 7వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని ఈ జిల్లా మహాసభల్లో అన్ని రంగాలకు చెందిన కార్మికుల సమస్యలపై చర్చించనున్నట్లు వివరించారు.సిఐటియు జఫర్గడ్ మండల సమన్వయ కమిటీ కన్వీనర్ గా గుండెబోయిన రాజు మండల కమిటీ సభ్యులుగా కాట సుధాకర్ యాతం సమ్మయ్య నల్లతీగల శ్రీనివాస్ షేక్ మున్వర్ పాషా బైకాని రాజు బంగారు చిరంజీవి సాకి నర్సింగము సిరంశెట్టి రవి అంబటి యాదగిరి వేల్పుల రవి 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# మొంథా తుపాన్ ఎఫెక్ట్..సంగెం మండలంలో దంచికొడుతున్న వర్షం

### -తిమ్మాపురం గ్రామంలో సిసి రోడ్లకు అండగా మట్టిపోయడంతో నిండిపోయినా ఇండ్లు

### -ఎన్ని సార్లు సమాచారం ఇచ్చిన పట్టించుకొని అధికారులు


### -లబోదిబోమంటున్న గ్రామ ప్రజలు

**సంగెం,అక్టోబర్29(ప్రజాజ్యోతి):** మొంథా తుఫాన్ ప్రభావంతో వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలూ దంచికొడుతున్నాయి.సంగెం మండలంలోని గ్రామాలలో ఉదయం నుంచి వాన పడుతోంది.బలమైన ఈదురుగాలులకు పలు గ్రామాలలోచెట్లకొమ్మలు విరిగిపోయాయి. తిమ్మాపురం గ్రామంలో సిసి రోడ్ల పై మట్టి అండగా పోయాదంతో పలు ఇండ్లు నిండిపోవడంతో స్థానిక ప్రజలు బయటికి వచ్చి గజగజ వణికిపోతున్నారు.ఇదే గ్రామానికి చెందిన ప్రజలు మట్టి తీయమని అధికారులకు మొర పెట్టుకున్న స్థానిక అధికారులు పట్టించుకున్న దాకలాలు లేవు.మొంథా తుపాన్ ప్రభావం భారీ వర్షాలు పడడంతో గ్రామ ప్రజలు బయటికి వచ్చి భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి గ్రామ ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గుడి వంశీధర్ రెడ్డి

**లింగాల గణపురం, అక్టోబర్, 29 (ప్రజాజ్యోతి):**-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని స్టేషన్ గన్ పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరితోపాటు హైదరాబాద్ లో తన వ్యక్తిగత నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన లింగాల గణపురం మండల మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల



పరకాలబీ అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి): నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కేశిరెడ్డి సరిత సాంబరెడ్డిల కుమార్తె నిధిరెడ్డి ఓం ప్రకాష్ రెడ్డిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాగుర్ల సంతోష్ రావు, బొంపల్లి నేతాజీ, మోహన్ రావు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్ భూతం

**డబ్బులు పోగొట్టుకొని దొంగగా మారిన యువకుడు**

**ఒకే ఇంట్లో రెండుసార్లు దొంగతనానికి పాల్పడి పట్టివేత**

**రూ.12 లక్షల విలువగల బంగారం,సొత్తు స్వాధీనం**

కరీంనగర్ క్రైం,అక్టోబర్ 29,(ప్రజాజ్యోతి:ఆన్లైన్ బెట్టింగులు ఆడి అప్పులపాలైన ఓ యువకుడు దొంగగా మారి చివరకు కటకటాల పాలయ్యాడు,ఈ సంఘటన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయకుమార్,సిఐ నిరంజన్ రెడ్డితో కలిసి వివరాలను వెల్లడించారు,కరీంనగర్ తీగలగుట్టపల్లిలోని రెవెన్యూ కాలనీకి చెందిన మహమ్మద్ ముస్తాక్ కోదాడ దగ్గరలోని మేళ్లచెరువు వద్ద బాయిలర్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు,ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ డాష్ రమ్మీకి అలవాటుపడి అప్పులపాలయ్యాడు.అప్పులు తీర్చడానికి డబ్బుల కోసం తాళం వేసిన ఇళ్లను గమనించి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు,ఇటీవల ఫిబ్రవరి,జూన్ నెలలలో అదే రెవెన్యూ కాలనిలోని ఒకే ఇంట్లో రెండుసార్లు దొంగతనం చేసి రూ.12 లక్షల విలువ గల బంగారాన్ని దోచుకున్నాడు,కేసు నమోదు చేసుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు దొంగతనాలపై దృష్టి పెట్టారు,బుధవారం పోలీసు తనిఖీల్లో మహమ్మద్ ముస్తాక్ ను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించటంతో విషయాలు బయటకు వచ్చాయి,నిందితుడి నుంచి 91 గ్రాముల బంగారం దాని విలువ సుమారు రూ.12 లక్షల విలువగల బంగారం, సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ పుట్టినరోజు వేడుకలు

కోనరావుపేట: అక్టోబర్.29(ప్రజా జ్యోతి): వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ పుట్టినరోజు వేడుకలు కోనరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ములిగే నవీన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ వేడుకల్లో నక్క నవీన్ పాకాల వినయ్ గౌడ్ అజయ్ ప్రవీణ్ సాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలు పట్టివేత

**-ముగ్గురికి రిమాండ్**

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ సత్య పీరీల దర్గా వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా ఇసుక లోడుతో లారీ సిరిసిల్ల వైపు నుంచి వస్తూ ఉండడంతో వారిని తనిఖీ చేయగా డ్రైవర్ తపాల మల్లేశం కొత్తపెల్లి మండలం ఎలగందుల గ్రామానికి అతనితోపాటు లారీ ఓనర అస్లాం ఖురేషి, దూల వెంకటేశులు అతని కారు టీఎస్ జీరో నైన్ ఈసీ4437 గలదాన్ని స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. వీరు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని పోలీసులు తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్టు పోలీసులు తెలిపారు.

# మొంథా విలయం: రైతు కన్నీరు! వేలాది ఎకరాల పత్తి వరి పంట నాశనం

**-నెక్కొండ మండలంలో అత్యధిక వర్షపాతం నమోదుబీ**

**- తడిసిన ధాన్యాన్ని నిబంధనలు లేకుండా ప్రభుత్వమే కొనాలని అన్నదాతల డిమాండ్**



నెక్కొండ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి): మొంథా? తుఫాను అకాల వర్షాలు అన్నదాతల జీవితాలను అల్లకల్లోలం చేశాయి. ఆరుగాలం శ్రమించి, ప్రాణం పెట్టి పండించిన పంట.. చేతికందే ఘడియలో రైతుకు కన్నీటిని మిగిల్చింది. కనీసం పది నిమిషాలు కూడా గెరివియ్యకుండా ఎడతెరిపి లేకుండా కురిసిన వాన.. రైతన్న ఆశలను నేలపాలు చేసింది.?ముఖ్యంగా, వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో ఆ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల ధాటికి వేలాది ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పూర్తిగా నేలకొరిగింది. బలమైన ఈదురు గాలుల తాకిడికి ధాన్యం నిండిన వరి కంకులు అడ్డంగా పడిపోవడంతో, ఈ పంటపై ఇక ఆశలు లేవని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?పొలాల్లో రోజుల తరబడి నీరు నిలవడంతో, కోయని పంట పూర్తిగా తడిసి ముద్దై, కొన్నిచోట్ల మొలకలు వచ్చే ప్రమాదం ఏర్పడింది. కళ్లాల్లో, కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం కూడా వానకు తడిసి రంగుమారిపోయింది. లక్షలాది రూపాయలు అప్పు చేసి పెట్టుబడి పెట్టిన రైతులకు ఇప్పుడు చేతికి ఒక్క రూపాయి కూడా దక్కే పరిస్థితి లేకపోవడం వారిని కుంగదీస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ నష్టం నుంచి కోలుకోవడం రైతులకు చాలా కష్టమైన విషయం.

?ప్రభుత్వం నిలబడాలి:?రైతులకు ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం తమకు అండగా నిలబడాలి అని రైతులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, పంట నష్టాన్ని అంచనా వేసి, ఎలాంటి నిబంధనలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నారు. ?తక్షణమే నష్టాన్ని అంచనా వేసి, ఎకరాకు కనీసం ?50,000 నష్టపరిహారం చెల్లించాలి. అలాగే, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో నిబంధనలను తొలగించి, రైతులకు ఆర్థిక సహాయం అందించి, ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. "ప్రభుత్వం సత్వరమే స్పందించకపోతే, ఆత్మహత్యలే శరణ్యమవుతాయి" అంటూ అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. రైతు ఆవేదనను ఆలకించి, వారికి తగిన న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

# మొంథా తుఫాన్ తీవ్రత పెరుగుతోంది

**-ఇంటి బయటకు రావొద్దని పోలీసుల స్పష్టమైన హెచ్చరిక"**

**-వాగులు-వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి"**

**-శిథిల గృహాలు, నీటిముంపు ప్రాంతాల నుంచి దూరంగా ఉండాలి**

**-మొంథా తుఫాన్ తీవ్రత పెరుగుతుండడంతో పోలీసులు జాగ్రత్త సూచనలు"**

**-అత్యవసరమైతే తప్ప ఇంటి బయటికి రావొద్దని హెచ్చరిక : నర్మెట సీఐ అబ్బయ్య**



తరిగొప్పుల, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో జనగామ జిల్లా ప్రాంతవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నర్మెట సీఐ అబ్బయ్య సూచించారు.వాగులు వంకలు, కాలువలు, చెరువులు ఉప్పొంగే పరిసర ప్రాంతాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దని ఆయన హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు.అలాగే శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎవ్వరూ నివసించరాదని, పాడైపోయిన నిర్మాణాల దగ్గర ఉండటం ప్రమాదకరమని సీఐ అబ్బయ్య స్పష్టం చేశారు. విద్యుత్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్లు, కరెంట్ స్తంభాలు వంటి వాటికి దగ్గరయ్యే ఏ ప్రయత్నం చేయొద్దని, అత్యవసరమైతే తప్ప ఇంటి బయటకు రావొద్దని ఆయన సూచించారు. ప్రజల ప్రాణసంక్షేమం దృష్ట్యా పోలీసు శాఖ తరపున ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

**విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు**



ధర్మారం,అక్టోబర్29 (ప్రజా జ్యోతి న్యూస్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించివిద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని డాక్టర్లు అనిత,మల్లేష్ లు సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.విద్యార్థుల ఆహారపు అలవాట్లను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు తీసుకునే ఆహారంలో పాలు,పండ్లు,కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు.జెంక్ ఫుడ్ మానేయాలని అన్నారు. అలాగే చిన్న పిల్లలు సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగించుట వలన వారికి కంటి చూపు సమస్యలు వచ్చే ప్రమాదముందని కావున విద్యార్థులు తక్కువగా ఉపయోగించటం మంచిదని అన్నారు. బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి బి మిటమిన్ మాత్రలు అందించారు. రక్తహీనత గల విద్యార్థులకు రక్త నమూనా పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, రాష్ట్రీయ బాల స్వాస్థ్య డాక్టర్లు అనిత,మల్లేష్,ఏ.ఎన్.ఏం సఫియా, ఫర్మాసిస్ట్ మమత సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు సిరిపురం సునిల్,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్, విద్యావాలంటీర్లు అరుణశ్రీ,స్రవంతి,విద్యార్థులు పాల్గొన్నారు.